www.aksharadarbar.com
బుధవారం 29, మే 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక : 98 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

విత్తన దుకాణ నిర్వాహకులపై కేసులు

అక్షర దర్బార్, వరంగల్: పత్తి విత్తన ప్యాకెట్లను అక్రమంగా తమ ఇండ్ల వద్ద నిలువ చేసిన విత్తన దుకాణాల యజమానులపై 420 కేసులు నమోదయ్యాయి. మంగళవారం సాయంత్రం వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా వరంగల్ లోని విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు జరిపిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వరంగల్ స్టేషన్ రోడ్ లోని మేరీ మాత సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ దుకాణ యజమాని విజయ భాస్కర్ రెడ్డి ఏకశిలానగర్ లోని తమ ఇంటి ఆవరణలో అక్రమంగా నిలువచేసిన పత్తి విత్తన ప్యాకెట్లతోపాటు ఖిలావరంగల్ మండలంలోని బొల్లికుంట రామకృష్ణాపూర్ లో మహాలక్ష్మి సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ దుకాణ యజమాని మల్లిపెద్ది దేవకుమార్ తమ ఇంటి ఆవరణలో అక్రమంగా నిల్వ చేసిన పత్తి విత్తన ప్యాకెట్లను అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు మామునూరు, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లలో ఈ దుకాణాల యజమానులైన విజయభాస్కర్ రెడ్డి, మల్లిపెద్ది దేవకుమార్ పై కేసులు నమోదైనట్లు బుధవారం అధికారులు వెల్లడించారు.

2 లో

రాష్ట్ర చిహ్నం మార్పుపై బీఆర్ఎస్ నిరసన

ఇక ట్యాక్స్ ప్లేట్ వాహనాలకే

4

అద్దె..!

- వాహనాల బిల్లుల చెల్లింపునకు చెక్
- సొంత కార్లకు డబ్బులు ఇచ్చేది లేదు
- అద్దె పేరుతో అధికారుల దందాకు కట్టడి
- ఉత్తర్వులు జారీ చేసిన బల్దియా కమిషనర్

అద్దె వాహనాల పేరిట కొందరు అధికారులు చేస్తున్న దందాకు బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే చెక్ పెట్టారు. ఇక పై ట్యాక్స్ ప్లేట్ వాహనాలకే బిల్లులు చెల్లింపు చేయాలని ఇటీవల కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయడం అధికారులకు మింగుడుపడటం లేదు. ఇప్పటి వరకు అద్దె వాహనం పేరుతో పెద్ద మొత్తంలో కొందరు అధికారులు తమ జేబుల్లో వేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సొంత వాహనాన్నే వాడుతూ అద్దె వాహనం పేరుతో డబ్బును తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నారు. తరుచు ఈ అంశంలో వివాదం తలెత్తుతుండడంతో శాశ్వత పరిష్కారంపై కమిషనర్ దృష్టి సారించారు. అందులో భాగంగానే ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి.

—అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

గిరిజన సంక్షేమ శాఖలో

2 లో

డిప్యూటేషన్ల

దందా

- విద్యార్థుల చదువును పట్టించుకోని అధికారులు
- ఇదీ గిరిజన సంక్షేమ శాఖ పని తీరు

విద్యార్థుల చదువును పెద్దగా పట్టించుకోవడం లేదు.. అధికారులు, ఉద్యోగులు ఎక్కడ పనిచేయాలనే దానిపైనే ఎప్పుడు గురి.. ఇందుకు కొందరు అధికారులు వత్తాసు పలకడం శాపంగా మారింది.. డిప్యూటేషన్లపై తాము అనుకున్న చోటకు బదిలీ అవుతున్నారు.. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినా చర్యలు శూన్యం.. ఇదంతా గిరిజన సంక్షేమ శాఖలో జరుగుతున్న తంతు. ఎస్ జీటీలను ఎస్ ఏలను వార్డెన్స్ గా నిబంధనలకు వ్యతిరేకంగా డిప్యూటేషన్ పై పంపించడం విమర్శలకు దారితీస్తోంది. డిప్యూటేషన్లపై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని గిరిజన వ్యవస్థను గాడిలో పెట్టాలని గిరిజన సంక్షేమ ఉన్నతాధికారులను గిరిజన సంఘాలు కోరుతున్నాయి.

—అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

4 లో

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలే

అధిక ధరలకు విక్రయిస్తే కేసులు

జిల్లా వ్యవసాయాధికారి ఉష

పోలీస్ ప్రతిష్టను దిగజారిస్తే

సహించేది లేదు

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

3 లో

గిరిజన సంక్షేమ శాఖలో డిప్యూటేషన్ల దందా

- విద్యార్థుల చదువును పట్టించుకోని అధికారులు
- ఇదీ గిరిజన సంక్షేమ శాఖ పని తీరు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః విద్యార్థుల చదువును పెద్దగా పట్టించుకోవడం లేదు.. అధికారులు, ఉద్యోగులు ఎక్కడ పనిచేయాలనే దానిపైనే ఎప్పుడు గురి.. ఇందుకు కొందరు అధికారులు వత్తాసు పలకడం శాపంగా మారింది.. డిప్యూటేషన్లపై తాము అనుకున్న చోటకు బదిలీ అవుతున్నారు.. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినా చర్యలు శూన్యం.. ఇదంతా గిరిజన సంక్షేమ శాఖలో జరుగుతున్న తంతు. ఎస్జీటీలను ఎస్ఏలను వార్డెన్స్‌గా నిబంధనలకు వ్యతిరేకంగా డిప్యూటేషన్ పై పంపించడం విమర్శలకు దారితీస్తోంది. డిప్యూటేషన్లపై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని గిరిజన వ్యవస్థను గాడిలో పెట్టాలని గిరిజన సంక్షేమ ఉన్నతాధికారులను గిరిజన సంఘాలు కోరుతున్నాయి.

ఉన్నతాధికారుల అండ దండలతోనే

హనుమకొండ, జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, వరంగల్ జిల్లాల ఐటీడీఏ పరిధిలోని పాఠశాలల్లో, హాస్టల్స్, సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టల్స్, వైటీసీఎస్, పీఈటీసీలలో డీటీడీవోల డిప్యూటేషన్ల దందా అంతా ఇంత కాదని గిరిజన సంఘాలే బహిరంగంగా ఆరోపిస్తున్నాయి. ఈ డిప్యూటేషన్స్‌కు ప్రధాన కారణం గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారే కావడం గమనార్హం. ఈ ఆరు జిల్లాలోని పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పాఠశాలల పరిస్థితిని తెలుసుకోకుండా క్రిందిస్థాయి అధికారులచే తప్పుడు నివేదికలు తెప్పించుకొని అదే వాస్తవమని ప్రకటించారనే అపవాదు ఉన్నతాధికారులపై ఉంది. హనుమకొండ, జనగామ జిల్లాల ఏసీఎంవో పీఈటీసీ ప్రిన్సిపాల్, వైటీసీఎస్ ట్రైనింగ్ ఇన్‌ఛార్జిగా ఏళ్ళ తరబడి గౌట్(టీడబ్ల్యూ) ఏహెచ్ఎస్(జీ) స్టేషన్ ఘనపుర్, పీజీ హెచ్ఎం గ్రేడ్ 2 గా డిప్యూటేషన్ పేరుతో ఒక్కరికే మూడు బాధ్యతలు ఇచ్చారు. ఆయన కనుసన్నల్లోనే అన్ని డిప్యూటేషన్స్ సర్దుబాట్లు, సీఆర్‌టీల నియమకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఈ ఆరు జిల్లాలో డీటీడీవోఎస్ తీరుతో ఎస్జీటీ లకు, ఎస్ఏలకు హెచ్‌డబ్ల్యూవోలుగా, వార్డెన్‌గా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా డిప్యూటేషన్ల పై కొనసాగుతున్నారు. ఈ డిప్యూటేషన్స్ కారణంగా ఆరు జిల్లాల్లోని గిరిజన బాలుర, బాలికల పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్, 10వ తరగతి ఫలితాలపై ప్రభావం చూపుతున్నది. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలే ఇందుకు నిదర్శనం. గిరిజన సంక్షేమశాఖ అధికారులు ఇష్టారీతిలో వ్యవహరిస్తూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తును గందరగోళంలో పడేస్తున్నారు. గౌట్(టీడబ్ల్యూ) ఏహెచ్ఎస్(జీ) నర్మెట్ట,జనగామ జిల్లాలో స్పౌజ్ కేస్ క్రింద హనుమకొండ,జనగామ డీటీడీవో ఆఫీసులో క్రొత్తగా క్రియేట్ చేసిన పోస్ట్‌లో పని చేయించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. పీజీహెచ్ఎంగ్రేడ్ 2 ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు గర్ల్స్ స్కూల్స్‌లో పనిచేసే క్రమంలో గర్ల్స్ స్టూడెంట్స్‌పై అసభ్య పదజాలం దుషించడం, వేధింపులకు పాల్పడిన సంఘటనల్లో రెండు సార్లు సస్పెండ్ అయిన చరిత్ర ఉంది. మల్టీ`జోన్ నిబంధనలను ఉల్లంఘించి వేరే మల్టీ`జోన్‌లకు ఆయన గత చరిత్రను పరిశీలన చేయకుండా గర్ల్స్ స్కూల్‌లోనే పోస్టింగ్ ఇవ్వడం విమర్శలకు తావిస్తోంది. ఆయన భార్యను నిబంధనలకు విరుద్ధంగా గౌట్(టీడబ్ల్యూ)ఏహెచ్ఎస్(జీ) స్టేషన్ ఘన్‌పూర్‌కు ఎలా పంపించారో అధికారులే సమాధానం చెప్పాలి. ఇదే స్కూల్ నుంచి ఎస్ఏ(మ్యాథ్స్),పీడీని డిప్యూటేషన్స్‌పై వేరే పాఠశాలలకు పంపించినట్లు సమాచారం. వరంగల్ జిల్లా గౌట్(టీడబ్ల్యూ) ఏహెచ్ఎస్(జీ) మూడుచెక్కలపల్లిలో ఎస్ఏ (తెలుగు) ఉపాధ్యాయుడు లేకుండా చేశారు. మూడు చెక్కలపల్లి పాఠశాల నుండి ఏకంగా ఎస్ఏ(హిందీ), ఎస్ఏ(మ్యాథ్స్) ఎస్ఏ(ఇంగ్లీష్) వారికి మల్టీజోన్ దాటేసి డిప్యూటేషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

గౌట్(టీడబ్ల్యూ)ఏహెచ్ఎస్(జీ)లో(హిందీ)ఎస్ఏ ఉన్నా, అక్కడ ఒక సీఆర్‌టీ (హిందీ) ఉన్నా కూడా మూడుచెక్కలపల్లి స్కూల్ నుంచి ఎస్ఏ(హిందీ)ని అక్కడకు డిప్యూటేషన్స్‌పై పంపడం అధికారుల తీరుకు నిదర్శనం. ఇలా తప్పుల మీద తప్పులు చేస్తూ.. అక్రమ డిప్యూటేషన్స్ చేపడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్రమ డిప్యూటేషన్లపై గిరిజన సంఘాలు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నాయి. ఈ దందాపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు గిరిజన సంఘాల నేతలు పేర్కొన్నారు. ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలోని భూపాలపల్లి, ములుగు, వరంగల్,హనుమకొండ, జనగామ, మహబూబాబాద్ ఎస్జీటీలను ఎస్ఏలను వార్డెన్స్‌గా నిబంధనలకు వ్యతిరేకంగా డిప్యూటేషన్ పై పంపించారని నేతలు పేర్కొన్నారు. డిప్యూటేషన్లపై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని గిరిజన వ్యవస్థను గాడిలో పెట్టాలని గిరిజన సంక్షేమ ఉన్నతాధికారులను గిరిజన సంఘాలు కోరుతున్నాయి.

ఎక్సైజ్ అధికారుల దాడి

- ఆత్మహత్యకు యత్నించిన బాధితుడు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : ఎక్సైజ్ అధికారులు ఓ వ్యక్తిపై దాడిచేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లాలో జరిగింది. అధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన బుధవారం చోటుచేసుకుంది. తొర్రూర్ మండలం కొమ్మనపల్లి శివారు కపుర్య తండాకు చెందిన బీముడు పై తొమ్మిదేళ్ల క్రితం పెట్టిన కేసును వెలికి తీసి రూ.50వేలు ఇవ్వాలని ఎక్సైజ్ ఉద్యోగులు డిమాండ్ చేసినట్లు బీముడు బంధువులు తెలిపారు. ఎక్సైజ్ అధికారులు బీముడిపై భౌతిక దాడికి దిగారని పేర్కొన్నారు. ఉద్యోగుల వేధింపులు తట్టు కోలేక బీముడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో కోపోద్రిక్తులైన అతని బంధువులు తొర్రూర్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు.

వర్కర్స్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేష్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః జాతీయ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ వరంగల్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షునిగా నగరంలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రాంతానికి చెందిన అడుప మహేష్ నియమితులయ్యారు. నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ఫౌండర్స్, జాతీయ అధ్యక్షుడు గుల్విందర్ మెహతా ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షబ్బీర్ అలీ మహేష్ కు నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ మహేష్ గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తూ సాధారణ కార్యకర్త స్థాయి నుండి పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ స్థాయికి ఎదిగారని అన్నారు. ఆయన సేవలను గుర్తించిన నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ఆయనను వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగిందన్నారు. అడుప మహేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాను పదవిని ఒక హోదాగా కాకుండా బాధ్యతగా భావించి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనకు పదవి రావడానికి కృషిచేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. వర్కర్స్ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు షబ్బీర్ అలీ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

దళిత బంధు పునరుద్ధరించాలి

మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పసుల రాంమూర్తి

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః దళిత బంధును రూ.12లక్షలకు పెంచి పునరుద్ధరించాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డా.పసుల రాంమూర్తి కోరారు. ముఖ్య నాయకుల సమావేశం సికింద్రాబాద్ లోని మారేడుపల్లి సంఘం కార్యలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాంమూర్తి మాట్లాడుతూ దళిత బంధులో అవకతవకలు గత ప్రభుత్వం హయాంలో జరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 లక్షల తో పథకాన్ని పునరుద్దరించాలని కోరారు. ఈ సమావేశంలో హైదరాబాద్ నల్లగుంటకు చెందిన సీనియర్ నాయకుడు జుట్టు యాదగిరిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా నియమించారు. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్, సేటు గిరీష్ యాదవ్, సేటు సుఖదేవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర చిహ్నం మార్పుపై బీఆర్ఎస్ నిరసన

- సీఎం తెలంగాణ వ్యతిరేకి : మాజీ ఎంపీ వినోద్ కుమార్

ఖిలా వరంగల్ కోటలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

అక్షర దర్బార్, ఖిలా వరంగల్: రాష్ట్ర చిహ్నంలో మార్పులకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ బుధవారం సాయంత్రం ఖిలా వరంగల్ లోని కీర్తి తోరణాల ప్రాంగణంలో నిరసన కార్యక్రమం నిర్వహించింది. మాజీ ఎంపీ బి వినోద్ కుమార్, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నేతలు ఇండ్ల నాగేశ్వరరావు, ఎం శోభన్ బాబు, మర్రి యాదవ రెడ్డి, యాదగిరి, జోరుక రమేష్, రమేష్ బాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బి వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని తెలంగాణ వ్యతిరేకిగా అభివర్ణించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తుపాకీ పట్టుకొని తెలంగాణ ఉద్యమకారులను బెదిరించారని, సమైక్యవాదులైన చంద్రబాబు వంటి తెలంగాణ వ్యతిరేక శక్తుల వెంట తిరిగాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో కాకతీయ కళాతోరణం తొలగింపునకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించాల్సి ఉందని అన్నారు. రాష్ట్ర చిహ్నంలో కాకతీయ కళాతోరణం తొలగింపుపై అవసరమైతే తాను హైకోర్టులో కేసు వేసి న్యాయపోరాటం చేస్తానని వెల్లడించారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

పోలీస్ ప్రతిష్టను దిగజారిస్తే

సహించేది లేదు

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలను దిగజార్చే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులతో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్న ఈ సమావేశంలో సీపీ ముందుగా శాంతి భద్రతలకు సంబంధించి పలుఅంశాలపై అధికారులతో చర్చించడంతో పాటు, జూన్ 4న ఏనమాముల మార్కెట్లో నిర్వహించబడే పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావు నిర్వహించేందుకుగా తీసుకోవాల్సిన బందోబస్తుపై చర్చించారు. జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్ –1పరీక్షలను సజావు నిర్వహించేందుకుగాను పోలీస్ పరంగా తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న వేళ రైతులు నకిలీ విత్తనాల బారీన పడకుండా స్థానిక పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠినంగా వ్యవహరించాలని సీపీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించే ప్రతి పోలీస్ అధికారి నీతినిజాయితీతో విధులు నిర్వహించాలని, ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఫిర్యాదులను పరిష్కరించే దిశగా అధికారులు విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్లుగానే సాధారణ ప్రజలకు సరైన న్యాయం అందించడం ద్వారా పోలీసు వ్యవస్థకు సమాజంలో పేరు ప్రతిష్టలు, గౌరవం పెరుగుతాయన్నారు. శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులైనా ప్రజలు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, మీ ఫిర్యాదుపై సరైన న్యాయం జరగని పక్షంలో మాత్రమే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయాలని, పోలీస్ కమిషనర్ కు ఏదైనా ఫిర్యాదు చేయాలనుకునే వారు ఫిర్యాదుదారులు 8712685070 వాట్సాప్ నంబర్‌కు మీ ఫిర్యాదులను పోస్ట్ చేయడం ద్వారా ఫిర్యాదులపై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. సమావేశం అనంతరం పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలను సజావు నిర్వహించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో డీసీపీలు అబ్దుల్‌బారీ, రవీందర్, ఏఎస్పీ అంకిత్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్,సురేష్‌కుమార్‌తో పాటు ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

ప్లాస్టిక్ దుకాణాల్లో

ఆకస్మిక తనిఖీలు

- 12 మందిపై కేసులు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వరంగల్ మున్సిపాలిటీ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్ మెంట్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, వరంగల్, హనుమకొండ జిల్లాల వినియోగ దారుల సంఘాల సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, స్పూన్లు, కప్ లు, ట్రేలు మొదలైన వస్తువులు విక్రయించే దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో షణ్ముఖ, హనుమాన్, లేపాక్షి, సుధ, ఉత్తమ్, భవానీ, హరి ఓం, హరీష్, బట్టల బజారులోని మరో 12 దుకాణాలపై మున్సిపల్ అధికారి సంపత్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిబ్బంది సుభాష్ కేసులు నమోదు చేసి జరిమానాలు వేసి నిషేధిత అక్రమ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో హనుమకొండ వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు, రాష్ట్ర క్యాట్కో ఉపాధ్యక్షుడు డాక్టర్ ఠాగూర్ రతన్ సింగ్, క్యాట్ కో రాష్ట్ర కార్యదర్శి, వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ , కార్పొరేషన్ కన్వీనర్ కోడిమ్యాల శ్రీనివాస్ రావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మైస వసంత, విజిలెన్స్ కమిటీ మెంబర్లు నాగెల్లి సారంగం, బెజ్జెంకి ప్రభాకర్, సిలువేరు శ్రీనివాస్, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, రాజు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర

చెక్ పోస్టులో తనిఖీ

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మహాదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద ఉన్న వ్యవసాయ శాఖ అంతర్ రాష్ట్ర చెక్ పోస్టును బుధవారం విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ సివిల్ సప్లై స్పెషల్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి పీడీఎస్ బియ్యం మహారాష్ట్రకు, అక్కడి నుంచి వడ్లు తెలంగాణలోకి రవాణా జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. అక్రమ రవాణా జరిగితే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయాలని సూచించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. చెక్ పోస్టులో రిజిస్టర్లను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్సై జంగయ్య, పలువురు అధికారులు ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ఇసుక అక్రమ రవాణాకు అడ్డేది?

- నిబందనలకు విరుద్ధంగా తరలిస్తున్న అక్రమార్కులు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న టీఎస్ఎండీసీ అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండలంలో నిర్వహిస్తున్న ఇసుక రీచ్ లలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మోతాదుకు మించి వాహనాల్లో ఇసుకను తరలించరాదని నిబంధనలు ఉన్నా ఇసుక క్వారీ యజమాన్యం మాత్రం అవేమీ పట్టించుకోకుండా అక్రమ రవాణా చేస్తూ దర్జాగా సంపాదనకు తెరదీస్తున్నారు. ఈ వ్యవహారం అంతా టీఎస్ఎండీసీ కనుసన్నల్లోనే జరుగుతుందని అనేక ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. మండలంలో మద్దులపల్లి(పలుగుల 7), అన్నారం అప్ స్ట్రీమ్ 1, అన్నారం కామ్, పలుగుల 5, పలుగుల 8, పలుగుల 11, పలుగుల (విలాసాగర్ 3), పూసుకుపల్లి (పలుగుల 6), పూసుకుపల్లి (కొల్లూరు1) 9 ఇసుక రీచ్ లు యాక్టివ్ గా నడుస్తున్నాయి. కాగా కొన్ని ఇసుక రీచ్ ల్లో లోడింగ్ చార్జి పేరుతో రెండు నుండి మూడు వేల రూపాయలు అదనపు బకెట్ కోసం మూడు నుండి ఐదు వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇదంతా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నా టీఎస్ఎండీసీ అధికార యంత్రాంగం మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడం పలు విమర్శలకు దారితీస్తోంది. ఇంత జరుగుతున్నీ మైనింగ్ అధికారులు మాత్రం ఏ ఒక్కరోజు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

ఇసుకను డంపు చేసి తరలిస్తున్న అక్రమార్కులు

నూతన కమిటీతో హనుమాన్ మాలధారులు

హనుమాన్ దేవాలయ

కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా ఆకుతోట తిరుపతి

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో హనుమాన్ దేవాలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం హనుమాన్ మాల భక్తులు దేవాలయంలో సుమారు 60 మందికి పైగా పాల్గొని గురు స్వాములు గోపు రాంరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక చేపట్టారు. అధ్యక్షుడిగా ఆకుతోట తిరుపతి, ఉపాధ్యక్షుడిగా సుంకరి దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా సుంకరి శ్రీధర్, కోశాధికారిగా మండల తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా నిమ్మల విజేందర్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా కమిటీ కార్యవర్గ సభ్యులుగా వడ్లూరి రవీంద్ర చారి, పెద్దపల్లి రమేష్, పడాల సమ్మయ్య, పర్శ సురేష్, లంచాని దేవేందర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో హనుమాన్ మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాలపై దాడులు

రికార్డులను పరిశీలించిన ఏవో శ్రీనివాస్

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని ప్రచారం జరగడంతో బుధవారం పట్టణంలోని పలు విత్తన దుకాణాల్లో ఏవో శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విత్తన షాపు యజమాన్యం సూచిక బోర్డుపై తమ దగ్గర ఉన్న స్టాక్ ను ప్రదర్శించాలని, అధిక ధరలకు విత్తనాలు విక్రయించొద్దని హెచ్చరిక జారీ చేశారు. ఇప్పటివరకు అధిక ధరలకు అమ్మినట్లు తనకు సమాచారం రాలేదని, రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.

రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న ఏవో శ్రీనివాస్

నకిలీ విత్తనాలు అమ్మితే
కఠిన చర్యలు

- ఎమ్మార్పీ కన్నా ఎక్కువకు విక్రయిస్తే సహించేది లేదు
- జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉష

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః నకిలి విత్తనాలు అమ్మితే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారిణి డి.ఉష హెచ్చరించారు. ఎంఆర్పీ కన్నా ఎక్కువ ధరకు విక్రయిస్తే సహించేది లేదని ఆమె స్పష్టం చేశారు. పచ్చి రొట్ట విత్తనాలపై, విత్తన ఎంపిక, కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను బుధవారం ఖిలా వరంగల్ పీఏసీఎస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఉష మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ విత్తనాలు జిల్లాకు 4000 క్వింటాళ్ళు కేటాయించగా ఇప్పటి వరకు 2500 క్వింటాళ్ళు రావడం జరిగిందన్నారు. మరో 1480 క్వింటాళ్ళు జిల్లాకు పంపించడానికి విత్తనాబివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిందన్నారు. ఈ విత్తనాలు రైతులకు 60% రాయితీ పై పంపిణి చేయబడతాయన్నారు. 30 కిలోల బ్యాగు పూర్తి ధర రూ.2790 కాగా, రాయితీ రూ.1674 పోను రూ.1116 రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రకాల ఎంపిక కన్నా కూడా పంటల యాజమాన్యం చాలా ముఖ్యమన్నారు. త్తిలో హైబ్రిడ్ బి.జి.-2 రకాలన్నీ కూడా ఇంచుమించు సమాన దిగుబడిని ఇవ్వగలవన్నారు. 90 శాతం దిగుబడి ముఖ్యంగా మేలైన యాజమాన్య పద్దతులను పాటించడం వల్లే వస్తుందన్నారు. 10శాతం దిగుబడి విత్తన ఎంపికపై ఆదారపడి ఉంటుందన్నారు. రైతులు ఒకటి రెండు రకాల కోసం డిమాండ్ క్రియేట్ చేయకుండా మార్కెట్ లో మన ప్రాంతానికి కేటాయించిన అనువైన వివిధ హైబ్రిడ్ రకాలను ఎంపిక చేసుకొని సాగు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. వరంగల్ జిల్లాకు సుమారుగా 3 లక్షల పత్తి ప్యాకేట్స్ అవసరం ఉండగా, ఇప్పటి వరకు మార్కెట్ లో 5.75 లక్షల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంకా 5 లక్షల ప్యాకెట్ల వరకు మార్కెట్ లోకి రావడానికి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, రసీదులో పూర్తి వివరాలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విత్తన ప్యాకెట్, బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా సీల్డ్ ప్యాకెట్లలో ఉన్న విత్తనాలనే కొనుగోలు చేయాలన్నారు. రాత్రి వేళలో అమ్మిన వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని స్పష్టం చేశారు. ఎవరైనా అమ్మితే వ్యవసాయ శాఖకు సమాచారం తెలిపినచో చట్టరీత్యా చర్యలు తీసుకోబడునన్నారు. ప్యాకెట్ పై ఉన్న రేటు కంటే అధిక రేటుకు ఎవరైనా అమ్మినచో వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. పత్తి హైబ్రిడ్ బి.జి -2 ప్యాకెట్ ఎంఆర్పీ రూ .864 అని చెప్పారు. విత్తన కవర్ పై విత్తనం పేరు, రకం, గడవు తేదీ, లాట్ నెంబర్, జీఈఏసీ నెంబర్ తదితర వివరాలు చూసుకోవాలన్నారు. లూసుగా ఉన్న, తెల్ల గుడ్డ సంచులలోని విత్తనాలను. బి. టి.-3 విత్తనాలను కొనుగోలు చేయరాదని సూచించారు. వరి కంటే ముందు పచ్చి రొట్టె పైరు తప్పనిసరిగా సాగు చేసుకోవాలన్నారు. వరిని వీలైనంతవరకు నేరుగా నారు మడి లేకుండా వెదజల్లే పద్ధతిలో సాగు చేయాలని పేర్కొన్నారు. రైతులెవరు తొందరపడి ఎత్తుకోకూడదని, 65, 70 ఎంఎం వర్షం కురిసిన తర్వాతనే విత్తనం వేయాలన్నారు. పంటల అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియుదున్నాలన్నారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి విజ్ఞాన్ , పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్, జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ పి.సారంగం, వ్యవసాయ అధికారి టెక్నికల్స్ హెచ్. కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

ఖిలా వరంగల్ పీఏసీఎస్ లో ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి ఉష

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

గడువులోగా పనులు
పూర్తి చేయాలి

కలెక్టర్ పి. ప్రావీణ్య

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇస్లామియా, క్రిస్టియన్ కాలనీ, గ్రెయిన్ మార్కెట్ పాఠశాల, ఏనుమాముల మార్కెట్ వద్ద గల జెడ్పీహెచ్ఎస్ తదితర ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకుముందు వరంగల్ శివనగర్ లోని తెలుగుతల్లి మహిళ సమాఖ్య ద్వారా నిర్వహిస్తున్న ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి దుస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గుర్తించిన ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్, సుందరీకరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎంపికైన 459 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఇప్పటికే అభివృద్ధి పనులు కొన్ని పాఠశాలల్లో పూర్తి అయ్యాయని, మరికొన్ని పాఠశాలల్లో పెయింటింగ్, డ్యూయల్ డెస్క్ లు, గ్రీన్ చాక్ బోర్డులు ఏర్పాటు జరిగేలా ప్రత్యేక అధికారులు నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. 70శాతం విద్యార్థులకు మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులను కుట్టించి సంబంధిత ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగిందని, జూన్ 10వ తేదీలోగా మిగితా 30శాతం విద్యార్థులకు ఏకరూప దుస్తులు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 1,89,390 పాఠ్య పుస్తకాలు, 2,19,880 నోటు బుక్ లు ప్రభుత్వం నుంచి అందాయని, వాటిని ప్రభుత్వ పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందజేయాలని డీఈవోను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈవో వాసంతి, మెప్మా డీఎంసీ రేణుక, ఈఈ శ్రీనివాస్, ఇంజినీరింగ్ అధికారులు, ఎంఈవో, ఎంఎన్వో, టీఎల్ఎఫ్ లు తదితరులు పాల్గొన్నారు.

- వాహనాల బిల్లుల చెల్లింపునకు చెక్
- సొంత కార్లకు డబ్బులు ఇచ్చేది లేదు
- అద్దె పేరుతో అధికారుల దందాకు కట్టడి
- ఉత్తర్వులు జారీ చేసిన బల్దియా కమిషనర్

ఇక ట్యాక్స్ ప్లేట్ వాహనాలకే
అద్దె..!

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః అద్దె వాహనాల పేరిట కొందరు అధికారులు చేస్తున్న దందాకు బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే చెక్ పెట్టారు. ఇక పై ట్యాక్స్ ప్లేట్ వాహనాలకే బిల్లులు చెల్లింపు చేయాలని ఇటీవల కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయడం అధికారులకు మింగుడుపడటం లేదు. ఇప్పటి వరకు అద్దె వాహనం పేరుతో పెద్ద మొత్తంలో కొందరు అధికారులు తమ జేబుల్లో వేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సొంత వాహనాన్నే వాడుతూ అద్దె వాహనం పేరుతో డబ్బును తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నారు. తరుచు ఈ అంశంలో వివాదం తలెత్తుతుండడంతో శాశ్వత పరిష్కారంపై కమిషనర్ దృష్టి సారించారు. అందులో భాగంగానే ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి.

అన్ని రకాల డాక్యుమెంట్స్ ఉండాల్సిందే

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంజినీరింగ్, ప్లానింగ్, ఇతర అధికారులకు కార్యాలయ పనినిమిత్తం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లేందుకు వాహనాలను సమకూర్చుకోవాలని ఉన్నతాధికారులు గతంలో సూచించారు. ఇదే అదనుగా కొందరు అధికారులు తమ సొంత కార్లనే వాడి అద్దె వాహనాలుగా రికార్డుల్లో చూపించినట్లు ఆరోపణలు ఉన్నాయి. సొంత కార్లను వినియోగించి నెల నెల వాహనాల అద్దె తీసుకున్నారు. అద్దె వాహనాలకు ట్యాక్స్ ప్లేట్ ఉండాలి కానీ సొంత వాహనాలనే ఉపయోగించి వివాదంలో ఇరుకున్నారు. కొందరు అధికారుల తీరుతో బల్దియాపై ప్రజల్లో అపనమ్మకం ఏర్పడింది. డబ్బు మనుషులు అనే పేరు గడించారు. వాహనాల అంశం ఇటీవల కాలంలో చర్చనీయాంశమైంది. వివాదం ముదరడంతో కమిషనర్ పరిస్థితిని చక్కబెట్టే చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే కొద్ది రోజుల క్రితం ఓన్ ప్లేట్ వాహనాలు వెంటనే తీసేయాలని కమిషనర్ ఆదేశించారు. వాటి స్థానంలో ట్యాక్స్ ప్లేట్ వాహనాలు ఏర్పాటుచేసుకోవాలని పేర్కొన్నారు. అద్దె వాహనాలకు అన్ని రకాల పత్రాలు ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. వాహనానికి సంబంధించి ఏ ఒక్క పత్రం లేకున్నా బిల్లు చెల్లించేది లేదని పేర్కొన్నారు. అదికారుల వాహనాలకు వారే పూర్తి బాధ్యత వహిస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వాహనదారులకు జరిమానా

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడ్డ 17 మందికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. వాహనదారులకు రూ.17,900 జరిమానా విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

నేషనల్ మిన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌నకు తాడిచర్ల విద్యార్థి

అక్షర దర్బార్, మల్హర్ : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ మిన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ స్కీం (ఎన్ఎంఎంఎస్)కు తాడిచెర్ల గ్రామానికి చెందిన మేనం ప్రణవి అర్హత సాధించింది. ఈ సందర్భంగా తాడిచెర్ల హైస్కూల్ హెచ్ఎం మల్కా భాస్కర్ రావు మాట్లాడుతూ.. 8వ తరగతి చదువుతున్న ప్రణవి డిసెంబర్ నెలలో జరిగిన పోటీ పరీక్షలో అర్హత సాధించినట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లా నుంచి 25 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.12వేల చొప్పున నాలుగేళ్ల పాటు స్కాలర్ షిప్ అందుతుందని పేర్కొన్నారు.

మేనం ప్రణవి